




# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680





సంపుటి : 3 | సంచిక : 237 | ఏప్రిల్ 24 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 23**

హైదరాబాద్ నిన్న బుధవారం మౌలాలిలోని ఓ కెమికల్ యూనిట్‌పై ఎన్‌సీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన, తయారు చేస్తున్న భారీ డ్రగ్ మెటీరియల్ బయటపడింది. రెండు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో దాచి ఉంచిన 69.600 కిలోల అల్ప్రాజోలామ్, ఎఫెడ్రిన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో వీటి విలువ సుమారు రూ.17.40 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. డ్రగ్స్ తయారీకి ఉపయోగించే రసాయనాలను, ముడి పదార్థాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**ముగ్గురి నిందితుల అరెస్ట్**

ఈ అక్రమ తయారీ కేంద్రంతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులను ఎన్‌సీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇందులో కీలక పాత్రధారులు ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్ తయారీలో నైపుణ్యం కలిగిన వ్యక్తితో పాటు ముడి పదార్థాలను చేరవేసే వ్యక్తితో పాటు తయారైన డ్రగ్స్‌ను వివిధ ప్రాంతాలకు తరలించే వ్యక్తి కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు.

**కల్లు దుకాణాలే లక్ష్యం**

ఎన్‌సీబీ విచారణలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వేసవి కాలంలో తెలంగాణలో కల్లుకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఈ సమయాన్ని ఆసరాగా చేసుకుని, కల్లులో కలిపి విక్రయించేందుకు ఈ అల్ప్రాజోలామ్‌ను భారీగా తయారు చేసినట్లు అధికారులు గుర్తించారు. దీనివల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా

(మిగతా 2వ పేజీలో..)

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు: రాంచందర్ రావు

**మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 23**

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందించారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు.




## బెంగాల్‌లో ఇవాళ నమోదైన పోలింగ్ శాతమే దీనికి నిదర్శనం: ప్రధాని మోదీ

బెంగాల్‌లో నేడు 152 స్థానాల్లో తొలి దశ పోలింగ్

రికార్డు స్థాయిలో పోటెత్తిన ఓటర్లు

మే 4వ తేదీ బెంగాల్ లో మార్పునకు నాది అంటూ మోదీ హర్షం

టీఎంసీకి వ్యతిరేకంగా మహిళలు, యువత పోరాటం ప్రారంభించారని వ్యాఖ్యలు




## తమిళనాడు, బెంగాల్ లో ముగిసిన పోలింగ్... రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదు

సాయంత్రం 5 గంటలకే తమిళనాడులో 82.24%, బెంగాల్‌లో 89.93% ఓటింగ్

2021 ఎన్నికల నాటి పోలింగ్ శాతాన్ని అధిగమించిన రెండు రాష్ట్రాలు

డీఎంకే కూటమి 200కు పైగా సీట్లు గెలుస్తుందని ఎండీఎంకే నేత వైగో ధీమా



## ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు: సీఎం రేవంత్ రెడ్డి!

### రేపు చర్చలకు రండి ఆర్టీసీ జేఏసీకి పిలుపు!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 23**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నారు కాగా గురువారం పలుచోట్ల కార్మికులు క్షణికావేశానికి లోనై ఆత్మహత్యయత్నం లకు పాల్పడ్డారు. వరంగల్ జిల్లా నర్సంపేట లో శంకర్ అనే ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటించు కోగా.. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు ఆయన పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్టు తెలుస్తుంది.ఓవైపు ఆర్టీసీ కార్మికుల

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు: సీఎం రేవంత్ రెడ్డి!

సమ్మెపై తెలంగాణ మంత్రి వర్గ సమావేశంలో కీలకం గా చర్చ జరుగుతుండగా. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించా రు.ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయ న.. కార్మికుల సమస్యల ను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు.ఈ నేపథ్యంలో రేపు ఆర్టీసీ జేఏసీ ని చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావా లని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ కానుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు తొందరపడొద్దని, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కార్మికులు ప్రాణాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే, కార్మికులు సంయమనం పాటించాలని మంత్రి శ్రీధర్‌బాబు, సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సరైంది కాదని, ఆర్టీసీ కార్మికుల పాత్ర రాష్ట్ర సాధనలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు: రాంచందర్ రావు

అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరుపున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు డిమాండ్ చేశారు..

## కాళేశ్వరం తీర్పుపై సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్




**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 23**

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్‌కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

# రూ. 17.40 కోట్ల డ్రగ్స్ సీజ్

దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు.

**చట్టపరమైన చర్యలు**

నిందితులపై (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. ఈ రాకెట్ వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ సరఫరా చేస్తున్నారు? అనే కోణంలో ఎన్‌సీబీ అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. భాగ్యనగర నడిబొడ్డున పారిశ్రామిక యూనిట్ల ముసుగులో జరుగుతున్న ఇలాంటి ప్రమాదకర కార్యకలాపాలపై నిఘా పెంచామని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో కల్లు కల్తీని అరికట్టేందుకు ఈ ఆపరేషన్ ఒక కీలక ముందడుగు అని చెప్పుకొచ్చారు. అక్రమ మత్తు పదార్థాల తయారీ, సరఫరా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి సమాచారం తెలిస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని ఎన్‌సీబీ అధికారులు సూచించారు.

# బెంగాల్‌లో ఇవాళ నమోదైన పోలింగ్ శాతమే దీనికి నిదర్శనం: ప్రధాని మోదీ

పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దండెత్తింది బీజేపీ కాదని... రాష్ట్రంలోని మహిళలు, యువతే చురుకైన పోరాటాన్ని ప్రారంభించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గురువారం 152 నియోజకవర్గాల్లో జరిగిన తొలిదశ అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన అధిక ఓటింగ్ శాతమే దీనికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. బెంగాల్ లో సాయంత్రం 5 గంటల సమయానికి 89.93 శాతం ఓటింగ్ నమోదైంది. రెండో దశ ఎన్నికలు ఏప్రిల్ 29న జరగనున్న నేపథ్యంలో, దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మధురాపూర్‌లో నిర్వహించిన ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు. తీవ్రమైన ఎండను కూడా లెక్కచేయకుండా ఓటర్లు పోటెత్తడం చూస్తుంటే, మే 4వ తేదీ కేవలం ఫలితాల రోజు మాత్రమే కాదని, పశ్చిమ బెంగాల్‌లో మార్పునకు నాంది పలికే రోజని రుజువు చేస్తోందని మోదీ పేర్కొన్నారు. "ఈరోజు ఓటర్లలో కనిపించిన ఉత్సాహం, ముఖ్యంగా మహిళలు, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతలో కనిపించిన ఆసక్తి, తృణమూల్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిజమైన పోరాటాన్ని ప్రారంభించింది వారేనని నిరూపించింది" అని ఆయన వివరించారు. ఇటీవల లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ చట్ట సవరణను అడ్డుకోవడంలో తృణమూల్ కాంగ్రెస్ పోషించిన పాత్రతో ఆ పార్టీ అసలు స్వరూపం రాష్ట్రంలోని మహిళలకు అర్థమైందని మోదీ అన్నారు. "లోక్‌సభలో జరిగిన పరిణామాలతో తృణమూల్, ఇతర ప్రతిపక్ష పార్టీల మహిళా వ్యతిరేక వైఖరి బయటపడింది. అందుకే ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని బెంగాల్ మహిళలు నిర్ణయించుకున్నారు. మహిళా సాధికారతకు అడ్డంకిగా నిలిచినందుకు ఈసారి తృణమూల్‌ను వారు కచ్చితంగా శిక్షిస్తారు. బెంగాల్ కాళీమాత, దుర్గామాత వెలసిన నేల. కానీ తృణమూల్ పాలనలో ఇక్కడ మహిళలకు భద్రత లేదు. కాబట్టి మీ ఓటు అన్నింటినీ మారుస్తుంది. ఇకపై అన్యాయాన్ని సహించవద్దు" అని ఆయన పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు మే 4వ తేదీ గడువు తేదీ అవుతుందని మోదీ జోస్యం చెప్పారు. అవినీతి, దోపిడీ, హింస, మహిళలపై నేరాలతో నిండిన చీకటి రోజులు ఆ రోజుతో ముగిసిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత, అక్రమ చొరబాట్ల విషయంలో శూన్య సహన విధానాన్ని అవలంబిస్తామని స్పష్టం చేశారు. "దక్షిణ 24 పరగణాల జిల్లాలో స్థానిక మత్స్యకారుల హక్కుల వాటాను అక్రమ చొరబాటుదారులు లాక్కుంటున్నారు. కానీ తృణమూల్ కాంగ్రెస్ మాత్రం తమ ఓట్ల కోసం అక్రమ చొరబాట్లను కొనసాగించాలని కోరుకుంటోంది. అక్రమ చొరబాటుదారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నా తృణమూల్ వ్యతిరేకిస్తోంది" అని ప్రధాని ఆరోపించారు.

# తమిళనాడు, బెంగాల్ లో ముగిసిన పోలింగ్... రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదు

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఇవాళ తమిళనాడులో మొత్తం 234 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరగ్గా, పశ్చిమ బెంగాల్ లో 152 స్థానాల్లో తొలి విడత పోలింగ్ నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ప్రజలు, తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భారీ ఉత్సాహం ప్రదర్శించారు. ఎన్నికల సంఘం అంచనాల ప్రకారం, సాయంత్రం 5 గంటలకే పశ్చిమ బెంగాల్‌లో 89.93 శాతం, తమిళనాడులో 82.24 శాతం పోలింగ్ నమోదైంది. ఇది 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 82 శాతం, 74 శాతం కంటే గణనీయంగా అధికం కావడం గమనార్హం. ఎన్నికలకు ముందు తీవ్ర వివాదానికి దారితీసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డ్రైవ్ ప్రభావం ఏమాత్రం కనిపించకపోగా, పోలింగ్ శాతం ఊహించని స్థాయికి చేరడం విశేషం. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ, నామ్ తమిళర్ కట్చి (ఎన్‌టీకే), తమిళగ వెట్రి కళగం (టీవీకే) మధ్య చతుర్ముఖ పోటీ నెలకొంది. చెన్నైలో పోలింగ్ చివరి గంటలో, ఓటర్లు తమ హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. ఏఐఏడీఎంకే అభ్యర్థి డి. జయకుమార్, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ వంటి ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకుని, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ ఎన్నికల్లో కన్యాకుమారి జిల్లాలో ప్రజాస్వామ్య స్ఫూర్తి వెల్లివిరిసింది. రోడ్డు సౌకర్యం లేని మారుమూల కొండ ప్రాంతాలకు చెందిన 'కని' గిరిజన తెగ ప్రజలు, పెచిపారై డ్యామ్‌లో పడవలపై ప్రయాణించి వచ్చి మరీ ఓటు వేశారు. డ్యామ్‌లో నీటిమట్టం ఎక్కువగా ఉండటంతో, జిల్లా యంత్రాంగం లైఫ్ జాకెట్లతో కూడిన మూడు ప్రత్యేక పడవలను ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు తరలించింది. మరోవైపు, డీఎంకే కూటమి 200కు పైగా స్థానాల్లో గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ఎండీఎంకే నేత వైగో ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా, పశ్చిమ బెంగాల్‌లో తొలి విడతలో భాగంగా 16 జిల్లాల పరిధిలోని 152 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉత్తర బెంగాల్‌లోని కూచ్ బెహార్, డార్జిలింగ్, జల్‌పాయ్‌గురి, దక్షిణ బెంగాల్‌లోని ముర్షిదాబాద్, పురులియా, బంకురా వంటి జిల్లాల్లో ఓటర్లు భారీగా తరలివచ్చారు. మిగిలిన 142 నియోజకవర్గాలకు రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4న చేపట్టి, ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఫలితాలు రెండు రాష్ట్రాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

# హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత.. 14 భారత నౌకలు సేఫ్, మరో 14 ఇంకా అక్కడే!

**హర్మూజ్ జలసంధి నుంచి 14 భారత నౌకలు సురక్షితంగా బయటపడ్డాయన్న కేంద్రం**

**పర్షియన్ గల్ఫ్‌లో మరో 14 నౌకలు ఉన్నట్టు తెలిపిన విదేశాంగ శాఖ**

**ముంద్రా పోర్టుకు వస్తున్న నౌకపై బుధవారం దాడి చేసిన ఇరాన్**

**నౌకలపై దాడుల ఘటనపై ఇరాన్‌కు భారత్ తీవ్ర నిరసన**

**గత శనివారం రెండు భారత నౌకలపై కాల్పులు జరిపిన ఇరాన్**

హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, గత కొన్ని వారాల్లో 14 భారత నౌకలు ఆ ప్రాంతం నుంచి సురక్షితంగా బయటపడ్డాయని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. అయితే, మరో 14 నౌకలు ఇంకా పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయని తెలిపింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఈ వివరాలు తెలిపారు. పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో, ప్రపంచ చమురు వాణిజ్యంలో ఐదో వంతు జరిగే హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. కాల్పుల విరమణ ప్రకటించిన కొన్ని గంటల్లోనే, భారత్‌లోని ముంద్రా పోర్టుకు వస్తున్న 'ఎపామినోడాస్' అనే నౌకపై ఇరాన్ దాడి చేసింది. లైబీరియా జెండాతో ఉన్న ఈ నౌకతో పాటు మరో షిప్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్టు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అంతకుముందు గత శనివారం కూడా, అనుమతి పొందిన రెండు భారత నౌకలపై ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా



స్పందించింది. ఢిల్లీలోని ఇరాన్ రాయబారి మొహమ్మద్ ఫతాలీని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పిలిపించి మాట్లాడారు. భారత నౌకలపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కాల్పులు జరపడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య నౌకల భద్రతకు భారత్ ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. గతంలో భారత్‌కు వచ్చే నౌకలకు ఇరాన్ సురక్షిత మార్గాన్ని కల్పించిన విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నౌకల రాకపోకలను తిరిగి సులభతరం చేయాలని కోరినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ । శుక్రవారం । 24 । 2026



# మానవతా దృక్పథం చాటుకున్న మాజీ ఉప సర్పంచ్ బైస శ్రీనివాస్





**ప్రమాదకర రహదారిని స్వచ్ఛందంగా శుభ్రం చేసిన బీఆర్ఎస్ నాయకుడు**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారిన ఉప్పల్ నుంచి భీంపల్లి మీదుగా జమ్మికుంటకు వెళ్లే ప్రధాన రహదారి సమస్యపై మాజీ ఉప సర్పంచ్ & బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బైస శ్రీనివాస్ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.రోజుకు వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగి రహదారి ప్రమాదకరంగా మారింది. పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా స్పందన రాకపోవడంతో, పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది.ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన బైస శ్రీనివాస్, స్వంత డబ్బులతో జేసీబీ సహాయంతో రహదారి పక్కన పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. దీంతో రహదారి ప్రయాణానికి అనుకూలంగా మారింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలో ఉండటం గొప్ప విషయం కాదని, ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవ చేయడం ముఖ్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు సక్రమంగా ఉంటేనే ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు.బైస శ్రీనివాస్ తీసుకున్న ఈ చర్యను స్థానిక ప్రజలు, ప్రయాణికులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వం ప్రజల సమస్యలపై స్పందించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో, బి ఆర్ ఎస్, నాయకులు,ఆకినపల్లి రమేష్,గౌస్, రవి, మారేపల్లి ప్రభాకర్, బీజేపీ నాయకుడు భూపతి ప్రవీణ్, పాల్గొన్నారు,

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది





**మన దునియా సంగెం ఏప్రిల్ 23**

రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నాంకాపులకానిపర్తి ఎఫ్ ఏ సి ఎస్ యందు వరి మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు గురువారం సంగెం మండలం కాపులకానిపర్తి ఎఫ్ ఏ సి ఎస్ కార్యాలయం నందు వరి ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తోందని,రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర క్వింటాల్ కి 2400 రూ లభిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

# పెట్రోల్ పోసుకొని బస్సు డ్రైవర్ ఆత్మహత్యా యత్నం!

**మన దునియా,హన్మకొండ జిల్లా:ఏప్రిల్ 23**

తెలంగాణలో ఆర్టీసీ సమ్మె రెండవ రోజు కొనసాగు తుంది,తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మి కులు చేస్తున్న సమ్మెలో గురువారం మధ్యాహ్నం తీవ్ర కలకలం రేపింది. వరంగల్ జిల్లా నర్సంపేట లో ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకుని నిప్పంటించు కోవడం ఇప్పుడు తీవ్ర సంచనలంగా మారింది. గత 2 రోజులుగా తోటి కార్మికులతో కలిసి సమ్మెలో పాల్గొన్న ఆ డ్రైవర్.. ఇవా ళ ఒక్కసారిగా ఆత్మహత్య చేసుకునేందుకు చేసిన ప్రయత్నం.. రాష్ట్రవ్యాప్తం గా ఆందోళన చేస్తున్న ఆర్టీసీ కార్మికులను తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తోంది. దీంతో తాము నిరసనలు వ్యక్తం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం స్పందించడం లేదని.. తమ డిమాండ్లపై దిగి రావడం లేదని తీవ్రం గా మండిపడుతున్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో బస్సు డ్రైవర్గా పనిచేస్తున్న కోలా శంకర్ గౌడ్.. తాజాగా ఆత్మహత్యాయత్నం చేయడం ఇప్పుడు తీవ్ర సంచలనం రేపుతోంది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకపోవడం.. తమ డిమాండ్లపై స్పష్ట మైన హామీ ఇవ్వకపోవడం తో.. గత రెండు రోజులుగా అందరితో కలిసి ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు చేసిన కోలా శంకర్ గౌడ్.. తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలోనే పెట్రోల్ బాటిల్ తీసుకువచ్చి.. నర్సంపేట బస్టాండ్ ఎదురుగానే.. తన ఒంటిపై పోసుకుని నిప్పు పెట్టు కున్నాడు.అది గమనించిన తోటి ఆర్టీసీ సిబ్బంది.. శంకర్ గౌడ్ను.. వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అయితే పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో.. శంకర్ గౌడ్ తీవ్ర గాయాల పాలయ్యారు. అతడి పరిస్థితి విషమంగా ఉందని, ఇప్పుడే ఏం చెప్ప లేమని ఆస్పత్రి వర్గాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఇక శంకర్ గౌడ్కు ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి డాక్టర్లు చికిత్స అందిస్తు న్నారు.గత రెండు రోజు లుగా జరుగుతున్న ఈ ఆర్టీసీ సమ్మెలో అక్కడక్క డా చిన్న చిన్న ఉద్రిక్తతలు జరగ్గా.. ఇప్పుడు ఏకంగా ఓ డ్రైవర్ తన ప్రాణాలు తీసుకునేందుకు కూడా సిద్ధపడటం తీవ్ర దుమారం రేపుతోంది. తాము సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం దిగిరావడం లేదని ఆర్టీసీ కార్మికులు మండిపడుతు న్నారు.



# హన్మకొండ జిల్లాలో అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

**కమలాపూర్ పోలీసులు చాకచక్యంగా ముగ్గురు నిందితులను పట్టివేత, రిమాండ్కు తరలింపు**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**



హన్మకొండ, సిద్దిపేట జిల్లాల్లో పలు దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను కమలాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ సందర్భంగా కమలాపూర్ సీఐ పులిగిల్ల నవీన్ మీడియాతో మాట్లాడుతూ, కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో వారం రోజుల క్రితం జరిగిన ఆటో దొంగతనం కేసు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. సీసీ ఫుటేజ్ పరిశీలన ద్వారా నిందితులను గుర్తించి పట్టుకున్నట్లు వివరించారు.నిందితులు దొంగిలించిన ఆటోను గూడూరు గ్రామ శివారులో దాచిపెట్టి, మరుసటి రోజు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో వాహన తనిఖీల్లో పోలీసులు వారిని పట్టుకున్నట్లు తెలిపారు. విచారణలో నిందితులు తమ నేరాలను ఒప్పుకున్నట్లు వెల్లడించారు.మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలు, హత్యలు వంటి ఘటనలను త్వరగా ఛేదించవచ్చని ప్రజలకు సూచించారు.దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై మధు, కానిస్టేబుల్ ఉదయ్ భాస్కర్లను సీఐ అభినందించారు.

# ఆకునూరి రాజయ్య కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాప్రతినిదులు



**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన ఆకునూరి రాజయ్య మరణం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆయన నివాసానికి తరలివచ్చారు.ఈ సందర్భంగా కమలాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్, గూడూరు గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్ (అడ్వకేట్), బీజేపీ నాయకుడు అరవింద్, వార్డు సభ్యుడు పిల్లి సతీష్, గ్రామ నాయకుడు పెనుకుల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ కన్నూరు నాయకుడు సురేష్ తదితరులు రాజయ్య కుటుంబ సభ్యులకు గాఢ సానుభూతి వ్యక్తం చేశారు.మరణించిన రాజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై రాజయ్య సేవలను స్మరించుకున్నారు.ఆకునూరి రాజయ్య మరణంతో,వివిధ పార్టీల నాయకుల సానుభూతి,పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు,

## ఇసుక వాహనాలన్నింటికి బిల్లులు తప్పనిసరి

**గార, బూరవల్లి, పర్లం ఇసుక రీచ్ లు పరిశీలించిన భూగర్భ గనులు శాఖ ఉప సంచాలకులు మోహనరావు**

**మన దునియా,శ్రీకాకుళం:ఏప్రిల్ 23**



ఇసుక వాహలన్నింటికి బిల్లులు ఇచ్చి పంపాలని భూ గర్భ గణులు శాఖ ఉప సంచాలకులు మోహనరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఆయనతో పాటు ఆయా గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో ఆయన గార, బూరవల్లి, పర్లం ఇసుక రీచ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి, సాంకేతిక సిబ్బంది, సంబందిత గ్రామా రెవిన్యూ అధికార్లు, గార జలుమూరు మండలాల పోలీసు వారికి పబ్లిక్ పాజిటివ్ పర్శిప్షన్ విషయమై సమాచారం ఇచ్చి గార మండలంలోని గార ఇసుక రీచ్, బూరవిల్లి ఇసుక రీచ్, జలుమూరు మండలం లోని పర్లం, సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం, ఆమదాలవలస మండలం లోని కలవరం, దూసి ఇసుక రీచ్ లను పరిశీలించారు. ఇసుక రీచ్లలో నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచి వినియోగదారులకు సరఫరా చేయాలన్నారు. ఇసుక లోడింగ్ చార్జీలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇవ్వాలని, వచ్చిన వాహనాలు అన్నిటికి బిల్లుల తీసి ఇచ్చి పంపాలని ఆదేశించారు. పబ్లిక్ పాజిటివ్ పర్శిప్షన్ పై వినియోగ దారులకు అవగాహన కలిగించాలన్నారు. లారీ డ్రైవర్ లకు ఓవర్ లోడింగ్ వేసుకో కూడదని తెలియ పరచాలన్నారు. ఇసుక లోడ్ చేసుకున్న తరువాత పట్టా కట్టుకొని వెళ్ళాలని డ్రైవర్లకు తెలియపరచాలన్నారు. ఇసుక లోడ్ చేసుకున్న తరువాత బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. మాన్సూన్ కు ఇసుక స్టాకులు వేయాలని ఏజెన్సీల సూపర్వైజర్ లకు తెలిపారు. నిబంధనలను అనుసరించి ఇసుక తీసుకువెళ్లాలని జిల్లా కమిటీ నిర్ణయించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## వడదెబ్బతో సీనియర్ ఫోటోగ్రాఫర్ మృతి

**మన దునియా,మంథని,ఏప్రిల్ 23.**



పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన గంధం నగేష్,(55) శ్రీ రామ ఫోటో స్టూడియో యజమాని, వడ దెబ్బతో ఆకస్మికంగా మృతి చెందాడు. గురు వారం విధినిర్వహణలో ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి ద్విచక్ర వాహనం పై వెళ్లి కర్ణ వేద కార్యక్రమానికి ఫోటోలు తీసి మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చే క్రమంలో కస్మాత్తుగా పడిపోయాడు. అది గమనించిన స్థాని కులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కుటుంబ సభ్యులు మంథని ప్రభుత్వ ఆసు పత్రికి చికిత్స నిమి త్తం తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు ధ్రువీకరించారు.ఫోటోగ్రాఫర్ నగేష్,మృతి పట్ల మంథని పట్టణంలోని ఫోటోగ్రాఫర్ల యూనియన్ నాయకులు దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు.

## నేడు మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు అంత్యక్రియలు!

**మన దునియా,అమరావతి:ఏప్రిల్ 23**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు (90) కన్ను మూశారు.. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న.. నాదెండ్ల భాస్కర్ రావు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ..పరిస్థితి విషమించడంతో.. బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. నాదెండ్ల భాస్కరరావు అంత్యక్రియలు ఈరోజు సాయంత్రం 4 గంటలకు పంజాగుట్ట శ్మశాన వాటికలో జరగనున్నాయి. నాదెండ్ల మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు. 1935 జూన్ 23న గుంటూరులో జన్మించిన నాదెండ్ల భాస్కరరావు.. తొలిసారి 1978లో విజయవాడ ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా రు. ఆ తర్వాత.. సీఎం పదవితోపాటు.. పలు హోదాల్లో సేవలందించా రు.సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి నాదెండ్ల భాస్కర్ రావు వివిధ హోదాల్లో సేవలు అందించారు. ఎన్టీఆర్‌తో టీడీపీ పార్టీని ఏర్పాటు చేశారు. 1982 ఎన్నికల్లో టీడీపీ గెలిచిన తర్వాత ఎన్టీఆర్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. ఆ తర్వా త నాదెండ్ల భాస్కర్‌రావు తన వర్గ ఎమ్మెల్యేలతో ప్రభుత్వం ఏర్పాటు చేశా రు. 1984 వ సంవత్సరం ఆగస్ట్ 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు నెలరోజులపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 11వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.



## హైదరాబాద్‌లో మరో దగుల్బాజీ దందా.. భారీగా కల్తీ టీ పౌడర్ బట్టబయలు!

**మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 23.**

హైదరాబాద్ నగరంలో టీ ప్రియుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కాసులు కురిపించుకుంటున్న ఒక ముఠా ఆట కట్టించారు. పోలీసులు. రహస్య సమాచారం మేరకు జరిపిన మెరుపు దాడుల్లో సుమారు 4 టన్నుల కల్తీ టీ పౌడర్, దానికి సంబంధించిన రసాయనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**వాడిన పొడికే మళ్లీ రంగులు..**

సాధారణంగా హోటళ్లు, టీ స్టాళ్లలో వాడి పారేసిన టీ పొడిని సేకరించి, దానికి హానికరమైన రంగులు, కృత్రిమ వాసనలు కలిపి తిరిగి ప్యాక్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కల్తీ పొడిని చూడగానే అసలైన టీ పొడిలాగే కనిపించేలా రసాయనాలు వాడుతున్నారని పోలీసులు తెలిపారు.

**పోలీసుల సీక్రెట్ ఆపరేషన్ – 10 మంది అరెస్ట్**

ఈ దందాపై గత కొన్ని రోజులుగా నిఘా పెట్టిన పోలీసులు, అత్యంత గోప్యంగా ఆపరేషన్ నిర్వహించి కల్తీ కేంద్రాలపై దాడి చేశారు. ఈ కేసులో మొత్తం 10 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కల్తీ టీ పొడిని తయారు చేసేవారితో పాటు, తక్కువ ధరకు వస్తుందని తెలిసి కూడా దీన్ని కొనుగోలు చేస్తున్న కొంతమంది టీ షాప్ ఓనర్లు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ కల్తీ టీ పొడిలో కలిపే రంగులు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయని ఆహార భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు..




# వీనేడు క్యాబినెట్ భేటీ

- **ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె, కాళేశ్వరం ప్రాజెక్టు,మెట్రో స్వాధీనం, జడ్పీటీసీ, ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపై కీలక నిర్ణయాలకు అవకాశం**
- **ఇందిరమ్మ కుటుంబ బీమా విధివిధానాల ఖరారు?**
- **కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీల అభ్యర్థిత్వం, సీపెక్ సర్వే వివరాలపై మంత్రివర్గంలో చర్చ**
- **ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక నిర్వహణపై కూడా..**

**మన దునియా,హైదరాబాద్,ఏప్రిల్ 23**



ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె, కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర మంత్రివర్గం గురువారం సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సచివాలయంలో ఈ భేటీ జరగనుంది. ఆర్టీసీ సమ్మె, హైకోర్టు తీర్పుతోపాటు మెట్రో రైలు ప్రాజెక్టు స్వాధీనం, జడ్పీటీసీ, ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల నిర్వహణ, ఇందిరమ్మ కుటుంబ బీమా విధి విధానాల ఖరారు తదితర అంశాలపై ఈ భేటీలో నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తున్న 32 సమస్యలపై మంత్రివర్గం చర్చించనుంది. అన్ని అంశాలను పరిశీలించి సమ్మె పరిష్కారానికి నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై కూడా మంత్రివర్గం చర్చిస్తుందని అంటున్నారు. అదే సమయంలో ఇతర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలు, పీఆర్సీ నివేదికలు, పెండింగ్ డీఏలు, ఫిట్‌మెంట్ ప్రకటించాలంటూ చేస్తున్న ఉద్యోగ సంఘాల డిమాండ్లపైనా నిర్ణయం తీసుకునే అవకాశం కూడా ఉంది. ఇక, పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. ఈ అంశంలో తదుపరి చర్యలపై మంత్రి వర్గం చర్చించనుంది. ఇక, ఏప్రిల్ 30వ తేదీలోగా హైదరాబాద్‌లోని మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీకి చెల్లించాల్సిన బకాయిలు, ఇతరత్రా రుణాల కోసం రూ.13వేల కోట్లను రుణంగా తీసుకోనున్నారు. ఈ రుణం ఇచ్చేందుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ సుముఖత వ్యక్తం చేసినట్టు సమాచారం. రుణ సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన తర్వాత రుణాన్ని తీసుకుంటారు. మరోపక్క, రాష్ట్రంలోని కోటి 15లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించింది. జూన్ 2 నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పథకం విధివిధానాల ఖరారుపై మంత్రివర్గంలో చర్చించనున్నారని తెలిసింది. ఇక, ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల నిర్వహణపై కూడా మంత్రిమండలి గురువారం కీలక నిర్ణయం తీసుకోనుందని సమాచారం. జనగణన ప్రక్రియకు ఇబ్బంది లేకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా జూన్ 2న నిర్వహించాల్సిన ప్రత్యేక కార్యక్రమాలపైనా మంత్రులు చర్చించనున్నారు. అలాగే, సనత్‌నగర్ టిమ్స్, భారత్ ఫ్యూచర్ సిటీలోని ఫ్యూచర్‌సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ భవనాల ప్రారంభానికి తీసుకోవాలని చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇదేకాక, కోదండరాం, అజారుద్దీన్‌ను గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రతిపాదించగా.. దానిపై గవర్నర్ ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై కూడా చర్చించే అవకాశముంది. అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు చెల్లించాల్సిన పరిహారం, ధాన్యంసేకరణతోపాటు ప్రభుత్వం విడుదల చేసిన కుల సర్వే (సీపెక్)కి సంబంధించిన అంశాలపైనా చర్చించనున్నారు. అలాగే పలు కంపెనీలకు భూముల కేటాయింపు, సీఎసఆర్ ఫండ్ పెంపు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది.

## సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు కేబినెట్ సమావేశం!

**ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై చర్చ?**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 23**




తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉధృత రూపం దాల్చింది, తమ డిమాండ్ల సాధన కోసం కార్మికులు చేపట్టిన సమ్మె నే నేడు రెండో రోజుకు చేరుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపుతుంది,పాలన పరమైన వ్యవహారాల్లో భాగంగా ఈరోజు సాయంత్రం 3 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, అధ్యక్షతన అత్యంత కీలకమైన కేబినెట్ సమావే శం జరగనుంది, అంబేద్కర్ సచివాలయంలో ఆరో అంతస్తులో రాష్ట్ర మంత్రి వర్గం భేటీ కానుంది, ఈ భేటీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పు, ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేస్తున్న 32 సమస్యలపై మంత్రివర్గం ఈరోజు చర్చించనుంది, అన్ని అంశాలను పరిశీలించి సమ్మె పరిష్కారానికి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై కూడా మంత్రి వర్గం చర్చిస్తుందని సమాచారం.

గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వద్ద పెండింగ్‌లో ఉన్న ఎమ్మెల్సీల అంశం, పరిషత్ ఎన్నికలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మెట్రో రైల్ స్వాధీనం, ఉద్యోగుల డిమాండ్ల వంటి సమాలో చనలు చేయనున్నట్లు తెలుస్తోంది. పలు సంస్థ లకు భూకేటాయింపులపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.సీఎం రేవంత్ రెడ్డి,అధ్యక్షతన సచివాల యంలో మధ్యాహ్నం జర గనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు కు హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు లో సవాల్ చేసే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. తుమ్మిడిహట్టి నుంచి నేరుగా సుందిళ్లకు లింక్ : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణపై చర్చించే అవకాశం ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల మేడిగడ్డ బ్యారేజీ సంద ర్శించి అక్కడ జరుగుతు న్న టెస్టింగ్ ప్రక్రియను పరిశీలించడం సహా నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్లకు లింక్‌పై సమాలోచనలు చేయనున్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె విషయంలో ఎలా ముందు కెళ్లాలనే అనే అంశంపై చర్చించి, కొన్ని కార్మికుల డిమాండ్లపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

## మాస్క్‌లు వేసుకుని.. భారత్ నౌకను ఎలా స్వాధీనం చేసుకున్నారో చూడండి..

**మన దునియా,ఇంటర్నేషనల్ డెస్క్,ఇరాన్:ఏప్రిల్ 23**

పర్షియన్ గల్ఫ్‌లో కీలక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్ నౌకాదళానికి చెందిన సైనికులు భారతదేశానికి వెళ్తున్న ఓ వాణిజ్య నౌకను స్వాధీనం చేసుకున్న ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను తాజాగా ఇరాన్ టెలివిజన్ ఛానెల్ ప్రసారం చేసింది. ముసుగులు ధరించిన కమాండోలు ఆ నౌకలను వెంబడించి, వాటిని ఎలా స్వాధీనం చేసుకున్నారో చూపిస్తున్న ఒక వీడియోను ఇరాన్ విడుదల చేసింది. ఆ వీడియో చూడడానికి ఓ హాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాను తలపిస్తోంది. ఈ ఘటనలో రెండు నౌకలను ఇరాన్ స్వాధీనం చేసుకుంది. వాటిలో ఒకటి భారతదేశంలోని గుజరాత్ వైపు ప్రయాణిస్తున్న నౌక అని వార్తలు వస్తున్నాయి. ఆ నౌకలు నిబంధనలను ఉల్లంఘించాయని, నావిగేషన్ సిస్టమ్‌లను మార్చి ప్రయాణించేందుకు ప్రయత్నించాయని ఇరాన్ అధికారులు ఆరోపిస్తున్నారు ..



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# టెహ్రాన్ రెవల్యూషన్ స్క్వేర్ వద్ద భారీ క్షిపణులను ప్రదర్శించిన ఇరాన్

**మన దునియా,ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్ 23:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, ఇరాన్ తన సైనిక బలాన్ని చాటుతూ టెహ్రాన్‌లోని రెవల్యూషన్ స్క్వేర్ వద్ద భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ ప్రదర్శనలో సుమారు 2,000 కిలోమీటర్ల పరిధి కలిగిన లాంగ్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను ప్రదర్శించారు.ప్రదర్శనలో ప్రధానంగా 'ఖదర్' అనే అత్యాధునిక బాలిస్టిక్ క్షిపణిని భారీ జనసమూహం మధ్య రోడ్డుపై ర్యాలీగా తీసుకెళ్లారు. ఇది పాత 'షహాబ్–3ఎ' క్షిపణికి లేటెస్ట్ వెర్షన్. ఈ భారీ క్షిపణి ద్రవ, ఘన ఇంధన చోదక వ్యవస్థలను కలిగి, క్లస్టర్ బాంబులను ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉంది. ఈ సందర్భంగా పెద్దఎత్తున ఇరానియన్లు దేశ జాతీయ పతాకాలు చేతబట్టి రోడ్ల మీద హర్షధ్వానాలు చేశారు.ఇదిలాఉండగా, ఇరాన్ వైమానిక దళం, నౌకాదళం పూర్తిగా నిర్వీర్యమయ్యాయని అమెరికా గతంలో పేర్కొన్నప్పటికీ, తాజా నివేదికలు భిన్నంగా ఉన్నాయి. ఇరాన్ వద్ద ఇంకా వేల సంఖ్యలో క్షిపణులు, 'కామికాజ్' డ్రోన్లు క్షేమంగా ఉన్నాయని అమెరికా నిఘా సంస్థ అంచనా వేసింది.అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు ఐదు వారాలకు పైగా దాడులు




జరిపినప్పటికీ, ఇరాన్ తన క్షిపణి లాంచర్లలో సగానికి పైగా సురక్షితంగా ఉంచుకోగలిగిందని సీఎన్ఎన్ పరిశోధనలో తేలింది. క్లుప్తంగా చెప్పాలంటే, కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ, తన ఆయుధ సంపత్తి ఏమాత్రం తగ్గలేదని ఇరాన్ ఈ ర్యాలీ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పింది..

# బొందల స్థలం కబ్జా..!

**రిజిస్ట్రేషన్ లో ఓ రెవిన్యూ అధికారి కీలక పాత్ర**
**రిజిస్ట్రేషన్ చేయడానికి రెండు లక్షలు పుచ్చుకున్న ఘనుడు**
**రిజిస్ట్రేషన్ చేసిన దస్తావేజులను కోరితే సదరు అధికారి బెదిరింపులు**
**బొందల స్థలాన్ని జెసిబితో చదును**
**బొందల స్థలం కబ్జా వెనుక ఉన్న పెద్ద మనుషులు ఎవరు..!?**

**మన దునియా,షాద్ నగర్:ఏప్రిల్ 23**

మంచిని సమాధి చేస్తారా ఇది మనుషులు చేసే పనియేనా..? సమాజంలో మంచిని సమాధి చేసేవారు చాలామంది ఉన్నారు కానీ సమాధులను కూడా సమాధి చేసే ఘనులు షాద్ నగర్ నియోజకవర్గంలో ఉన్నారు. ఏ మనిషి అయినా తన చివరి మజిలీ వైకుంఠం. అలాంటి వైకుంఠ స్థలాన్ని కూడా కబ్జా చేసి అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా ఓ రెవెన్యూ అధికారి సహకారంతో రిజిస్ట్రేషన్ కూడా చేయించారు. దాదాపు రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న సదరు సిబ్బంది రెండు లక్షలు పుచ్చుకొని స్థలాన్ని రిజిస్ట్రేషన్ నిబంధనలకు విరుద్ధంగా చేసినట్లు సమాచారం. బొందల స్థలం నిబంధనలకు విరుద్ధంగా ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారు వాటి పత్రాలు తమకు విభజనల ప్రకారం సమర్పించండి అని దరఖాస్తు పెడితే సదరు అధికారి బెదిరిస్తారు. ఇవ్వను ఏమి చేసుకుంటారు చేసుకోపోండి అంటాడు. ఇదంతా కథాకమామిషు షాద్ నగర్ నియోజకవర్గంలోని చౌదరి గూడెం





మండలంలో జరిగిన తంతు. మండలంలోని ఓ గ్రామంలో ఓవర్గానికి సంబంధించిన ఖబరస్థాన్ (స్మశానవాటికను) దర్జాగా అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని ఇప్పుడు స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకునేందుకు జెసిబి వాహనంతో నేలను చదును చేయించారు. దాదాపు ఒక ఎకరం భూమిలో సమాధులను కొల్లగొట్టి తమ హస్తగతం చేసుకోవాలనుకుంటున్న ఘనుల వెనుక ఉన్న బడా నేతలు ఎవరు..? త్వరలోనే వాస్తవాలు మీ ముందుకు.. !

# హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నాయకులు చెప్పేవన్నీ అబద్ధాలే: ఎంపీ చామల కిరణ్

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 23**

కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. త్వరలోనే సంబరాల రాంబాబులను లోపలేస్తామని హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... తన సొంత బ్రాండ్ కోసమే కేసీఆర్ కాళేశ్వరం కట్టారని.. తెలంగాణ సొమ్మును నాశనం చేశారని ఆరోపించారు. బ్రాండ్ కోసమే కేసీఆర్ తట్టెడు అబద్ధాలు, పిట్ట కథలు చెప్పారని మండిపడ్డారు. రెండు సంవత్సరాలకే కాళేశ్వరం ఎందుకు కుంగిపోయిందని ఎంపీ ప్రశ్నించారు. '24 గంటల్లో సినిమా చూపిస్తామన్న బీజేపీ ఎక్కడికి పోయింది? సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతోంది? బీజేపీ నాయకులు వెంటనే సీబీఐతో విచారణ చేయించండి' అని డిమాండ్ చేశారు. మానిపోయిన గాయానికి మళ్లీ మందు పెట్టేందుకు కేసీఆర్ బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు. కేటీఆర్, హరీశ్.. ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారన్నారు. కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని ఎంపీ తెలిపారు. కాళేశ్వరంలో దోపిడీ చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. సెంటిమెంట్ డైలాగులతో ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నారని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో మేడిగడ్డ గుండెకాయ అన్నారని.. మేడిగడ్డ కుంగిపోయాక కాళేశ్వరం కూలిపోయినట్టే కదా అని ఎంపీ అడిగారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే ప్రమాదమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కాళేశ్వరం కూలిపోయిందన్నారు. నాణ్యత పాటించకుండా ప్రాజెక్ట్ కట్టి.. కూలిపోగానే కాంగ్రెస్‌పై కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ ఏర్పాటును కోర్టు తప్పు పట్టలేదని తెలిపారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా విచారణకు రమ్మన్న అంశంపై మాత్రమే కోర్టు అభ్యంతరం తెలిపిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అప్పు పుట్టకపోతే కార్పొరేషన్ ఏర్పాటు చేసి అప్పు తెచ్చారని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు..



# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా కృషి చేస్తాం.

**జిల్లా అక్రిడేషన్ కమిటి, TUWJ(IJU) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలసాని శ్రీనివాసరావు.**

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని అందుకు TUWJ(IJU) నాయకత్వం పూర్తి బాధ్యత వహిస్తుందని జిల్లా అక్రిడేషన్ కమిటి, TUWJ(IJU) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అక్రిడేషన్ కమిటి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో TUWJ (IJU) నాయకత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా చూస్తామని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ, TUWJ(IJU) నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా టీయూడబ్ల్యూజే ఐజేయు తరఫున ఎక్కువ మంది సభ్యులు ఉండేలా అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి, సమాచార శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు, శంకరమంచి రవీందర్ శర్మ,ఎండి.ఖలీల్ అహ్మద్, రెబ్బ విజయకుమార్, బత్తుల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉంది: తలసాని శ్రీనివాస్

**మన దునియా,హైదరాబాద్,ఏప్రిల్ 23**




ఆర్టీసీ సమ్మెలో భాగంగా రాణిగంజ్ డిపో ముందు కార్మికులతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధర్నాకు దిగారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు కేసీఆర్ సకల జనులను ఏకం చేశారని.. అందులో ఆర్టీసీ కార్మికులు ప్రధాన పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ సాధనలో ఆర్టీసీ కార్మికుల కృషి మర్చిపోలేనిదని.. ఆ విషయం ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవాలని ఆనాడు కేసీఆర్ కేబినెట్ నిర్ణయం తీసుకుందని.. కానీ ప్రభుత్వం మారిందని తెలిపారు.ఆర్టీసీకి ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని చెప్పుకొచ్చారు. రెండు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే.. ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు వెనకుండి సమ్మె చేయిస్తున్నారని ఓ మంత్రి అంటున్నారని.. అసలు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తీరిస్తే సమ్మె ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. సమ్మె చేసే ఉద్యోగులను ఆర్టీసీ ఎండీ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. అందరం కలిసి సెక్రటేరియట్ ముట్టడికి వెళ్దామని.. ప్రభుత్వం మెడలు వంచి హామీలను సాధిద్దామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. పీఆర్సీ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి గుర్తుచేశారు. ఎలక్ట్రికల్ బస్సులకు ప్రైవేట్ డ్రైవర్లను పెట్టి నడిపిస్తున్నారని.. ఆర్టీసీ బస్సు నడిపిన డ్రైవర్లకు ఎలక్ట్రికల్ బస్సు నడపడం రాదా అని నిలదీశారు. 'మీరు ధైర్యంగా పోరాటం చేయండి. మీ వెనుక కేసీఆర్ ఉన్నారు. మీ వెనుక మా పార్టీ మొత్తం ఉంది' అంటూ ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కేబినెట్ సమావేశం అయిన వెంటనే ఆర్టీసీ జేఏసీని ప్రభుత్వం చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. హామీల విషయంలో పూర్తి స్పష్టత ఇవ్వాలన్నారు. తూతూ మంత్రంగా ఒప్పుకోవద్దని జేఏసీ సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. 29 డిమాండ్లు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అంటున్నారని.. మరి ఆ 29 డిమాండ్లు ఏంటో మీడియా సాక్షిగా విడుదల చేయాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు..

# వాజేడులో గాలి దుమరాణికీ భారీగా విరిగిపడిన చెట్లు కరెంటుస్తంభాలు



**మన దునియా వాజేడు ఏప్రిల్ 23**



వాజేడు మండల పరిధి లో సాయంత్రం సమయంలో వచ్చిన గాలి వర్షానికి సుమారు 35 కరెంటు స్తంభాలు 20 ఇళ్లకు పైగా కప్పులు మరియు ఆరు చెట్లు రోడ్డుకు అడ్డంగా పడిపోవడం జరిగింది కరెంటు పోల్స్ విరిగి పడిపోవడంతో కరెంటు అంతరాయం కలిగింది మరియు దానిని పునరుద్ధరించడంతొ సాధ్యమైనంత మేర కు కరెంటు అందించడం జరిగింది బాగా దెబ్బ తిన్న కరెంటు పోల్స్ దెబ్బతిన్న దగ్గర తక్షణ చర్యలు చేపట్ట డం జరుగుతుంది రైతులు వరి చేలు గాలివానకు దెబ్బ తినడం జరిగింది మరియు భారీ గాలి వానకు వడ్ల రాశులకు మీద ఉన్న టర్పాలిన్ అక్కడక్కడ కొట్టుకపోవడం జరిగింది

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఈ సమస్య ఉన్నా సరైన తిండి తింటే బరువు తగ్గడం పెద్ద కష్టమేం కాదట



పీసీఓఎస్ ఒకసారి వచ్చిన తర్వాత చాలా కాలం పాటు సమస్యలు కలిగిస్తుంది. ఇది మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా బరువు పెరగడం చాలా సాధారణం. కొంతమంది మాత్రం బరువు తగ్గలేమనుకుంటారు. కానీ ఇది కరెక్ట్ కాదు. సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులతో బరువును తగ్గించవచ్చు.పీసీఓఎస్ ఉన్న వారిలో ఇన్సులిన్ హార్మోన్ సరిగా పని చేయదు. దీని వలన గ్లూకోజ్ స్థాయిలు పెరిగి శరీరానికి ఇన్సులిన్ తగిన విధంగా స్పందించదు. దీని ఫలితంగా శరీరం కొవ్వును నిల్వ చేసుకుంటుంది. ఇలా శరీర బరువు పెరుగుతుంది. అయితే ప్రతిరోజూ తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేయడం వల్ల బరువును తగ్గించవచ్చు.పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియా జీర్ణక్రియను మెరుగుపరచి బరువును నియంత్రించేందుకు సహాయం చేస్తుంది. కానీ పీసీఓఎస్ ఉన్నవారిలో ఈ మంచి బ్యాక్టీరియా తక్కువగా ఉంటుంది. అందుకే పెరుగు, చద్దన్నం, పచ్చళ్ళు, ఇడ్లీ, దోసె లాంటి పులియబెట్టిన పదార్థాలు తీసుకోవడం మంచిది.ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఎక్కువసేపు ఆకలేయదు. ఇది ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. హార్మోన్ల సమతుల్యత కూడా చక్కబడుతుంది. ఫలితంగా బరువు తగ్గే అవకాశాలు పెరుగుతాయి. ఓట్స్, బ్రొకోలి, అవకాడో, బెర్రీస్, తృణధాన్యాలు, యాపిల్స్ వంటి ఫలాలు తినడం మంచిది.పీసీఓఎస్ ఉన్నవారిలో శరీర వాపు ఎక్కువగా కనిపిస్తుంది. దీర్ఘకాలంగా వాపు ఉండడం వల్ల బరువు పెరగడం జరుగుతుంది. దీన్ని తగ్గించేందుకు మెడిటెరేనియన్ డైట్ ఉపయోగపడుతుంది. ఇందులో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె వంటివి ఉండాలి. అలాగే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉండే చేపలను ఆహారంలో చేర్చటం శరీరానికి మేలు చేస్తుంది. కొవ్వులంటే బరువు పెరుగుతుందనే భయం చాలా మందిలో ఉంటుంది. కానీ మంచి కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి. అవకాడో, ఆలివ్ నూనె, నట్స్, కొబ్బరి నూనె వంటివి తినడం వల్ల ఆకలిని తగ్గించవచ్చు. దీని వలన బరువు తగ్గడం సులభమవుతుంది. కేవలం క్యాలరీలు తగ్గిస్తే సరిపోదు. ప్రాసెస్ చేసిన ఆహారాలు, జంక్ ఫుడ్ నుంచి దూరంగా ఉండాలి. గుడ్లు, పాలు, మాంసం, చేపలు లాంటి ప్రోటీన్ ఉన్న ఆహారం తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలేయదు. ప్రతివారం కనీసం మూడు రోజులు బరువులెత్తే వ్యాయామాలు చేయడం వల్ల నడుము చుట్టూ ఉన్న కొవ్వు కరిగిపోతుంది. పూర్తి నిద్ర, ఒత్తిడి తగ్గించే యోగా, ధ్యానం చేయడం వల్ల కూడా బరువు తగ్గడంలో సహాయం చేస్తాయి.

## ఈ పండ్లను పొరపాటున కూడా ఫ్రిడ్జ్‌లో పెట్టకండి..

రోజువారీ ఆహారంలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాక.. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే రోజూ తీసుకోవాల్సినవే. అయితే కొందరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ సహాయాన్ని తీసుకుంటారు. కానీ కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి. అంతేకాదు వాటి సహజమైన రుచి, నాణ్యత కూడా తగ్గిపోతుంది. వేసవిలో ఎక్కువగా కనిపించే పుచ్చకాయను చాలా మంది ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తారు. కానీ దీని తేమ, పోషక విలువలు గది ఉష్ణోగ్రతలోనే బాగుంటాయి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు ఇందులో ఉండే లైకోపిన్, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పని చేయలేకపోతాయి. అందువల్ల పుచ్చకాయను ఫ్రిడ్జ్ లో కాకుండా గది ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.మార్కెట్‌లో లభించే మామిడిపండ్లలో చాలా భాగం ఇథలీన్ వాయువుతో మగ్గించబడుతుంటాయి. అలాంటి పండ్లు ఫ్రిడ్జ్ లో ఉంచితే అవి త్వరగా నల్లబడిపోతాయి. మామిడి ఇంకా మగ్గని దశలో ఉంటే గది ఉష్ణోగ్రతే మంచి పరిష్కారం. పండిన తరువాత కొంతసేపు నిల్వ ఉంచాలంటే ఫ్రిడ్జ్ లో పెట్టవచ్చు కానీ ఎక్కువసేపు ఉంచకపోవడం ఉత్తమం.అరటిపండ్లను చల్ల ప్రదేశాల్లో ఉంచినప్పుడు అవి త్వరగా రంగు మారి నలుపు అవుతాయి. ఫలితంగా అందవిహీనంగా మారిపోతాయి. పైగా రుచి కూడా తగ్గిపోతుంది. కనుక అరటిపండ్లను గదిలో ఉంచితేనే అవి సన్నగా ఉండి రుచికరంగా ఉంటాయి. పండని అవకాడోను ఫ్రిడ్జ్‌లో పెట్టినప్పుడు అది సమయానికి మగ్గకపోవచ్చు. కాస్త మగ్గిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచితే కొంతకాలం నిల్వ ఉంటుంది. కానీ రుచి మెత్తబడకుండా ఉండాలంటే గది ఉష్ణోగ్రతే మేలు చేస్తుంది.చల్లదనంలో ఉంచిన ద్రాక్ష పండ్లు తేమ కోల్పోయి త్వరగా వాడిపోతాయి. ఫలితంగా రుచి తగ్గిపోతుంది. గది ఉష్ణోగ్రతలో ఉంచితే ఇవి తాజాగా ఉంటాయి. అయితే ఎక్కువ రోజులు నిల్వ ఉంచే అవసరం ఉంటే ఎయిర్‌టైట్ డబ్బాలో వేసి ఫ్రిడ్జ్ లో పెట్టడం మంచిది. పీచ్ పండ్లు సున్నితంగా ఉండే తేమతో నిండినవి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు వాటి తేమ తగ్గిపోతుంది. దీని వల్ల చర్మం కఠినంగా మారి రుచి బాగా తగ్గిపోతుంది. సహజంగా మగ్గే అవకాశం ఉండే స్థలంలో ఉంచడం ఉత్తమం. పైనాపిల్ పండిన తర్వాత గది ఉష్ణోగ్రతలోనే ఉంచడం మంచిది. చల్లదనంలో ఉంచినప్పుడు దీనిలోని తేమ పోయి రుచి తగ్గిపోతుంది. అయితే పూర్తిగా మగ్గిన పైనాపిల్ ముక్కలను ఫ్రిడ్జ్‌లో తక్కువ సమయం ఉంచితే హానికరం కాదు. బాదం, జీడిపప్పు, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు అవి తేమతో తడిసిపోతాయి. ఫలితంగా ఫంగస్ ఏర్పడి రుచి మారుతుంది. ఇవి పొడి ప్రదేశంలో గాలి చొరబడకుండా ఉండే డబ్బాలో ఉంచడం ఉత్తమం. పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదే. కానీ వాటిని ఎలా నిల్వ ఉంచుతున్నామనేది కూడా ముఖ్యం. ప్రతి పండుకు తగిన ఉష్ణోగ్రత అవసరం ఉంటుంది. కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో పెట్టడం వల్ల వాటి పోషకాలు తగ్గిపోతాయి. కాబట్టి పండ్లు ఫ్రెష్‌గా, ఆరోగ్యకరంగా ఉండాలంటే వాటి లక్షణాలను బట్టి నిల్వ చేసే తీరు మార్చుకోవాలి.

# 10 లక్షలకు మించి జనాభా ఉన్న కులాల సంఖ్య 10

**ఓసీల కన్నా మూడు రెట్లు వెనుకబడిన దళిత, గిరిజనులు**

**విద్య వెనుకబాటుతనానికి ప్రధాన కొలమానం.. స్వతంత్ర నిపుణుల కమిటీ నివేదిక**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 23**




తెలంగాణలో మొత్తం 242 కులాలుండగా ఇందులో 10 సామాజికవర్గాలే రాష్ట్ర జనాభాలో 60 శాతానికిపైగా ఉన్నట్లు ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే-2024లో తేలిందని స్వతంత్ర నిపుణుల కమిటీ వెల్లడించింది. ఈ పది కులాల్లో మాదిగ, ముస్లిం, ముదిరాజ్, లంబాడీ, యాదవ, రెడ్డి, గౌడ, మాల, మున్నూరు కాపు, పద్మశాలి ఉన్నట్లు పేర్కొంది. 10 లక్షలకు మించి జనాభా ఉన్న కులాలు 10 ఉండగా, 5-10 లక్షల మధ్య జనాభా ఉన్న కులాలు 6, లక్ష నుంచి 5 లక్షల మధ్య జనాభా ఉన్న కులాలు 24, 50 వేల నుంచి లక్ష మధ్య జనాభా ఉన్న కులాలు 16, 50 వేలలోపు జనాభా ఉన్న కులాల సంఖ్య 186 ఉన్నట్లు నిపుణుల కమిటీ తన నివేదికలో పేర్కొంది. సుమారు 3.55 కోట్ల మంది ప్రజల అభిప్రాయాలను, వారి జీవన ప్రమాణాలను విశ్లేషించిన స్వతంత్ర నిపుణుల బృందం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. రాష్ట్రంలో వెనుకబాటుతనం కేవలం జనాభా ప్రాతిపదికన కాకుండా వారు ఎలా జీవిస్తున్నారనే అంశంపై ఆధారపడి ఉందని నివేదిక వెల్లడించింది. బుధవారం ఎంసీహెచ్‌ఆర్‌డీలో నిపుణుల బృంద సభ్యులైన కంచె ఐలయ్య, ప్రవీణ్ చక్రవర్తి, భాగ్యభుక్యా, దీప్తి, ఐఏఎస్ అధికారి గౌరవ్ ఉప్పల్ ఈ నివేదికను విడుదల చేశారు. రాష్ట్ర జనాభాలో అగ్రభాగం బీసీలదేనని వెల్లడించారు. రాష్ట్ర మొత్తం జనాభాలో బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటా 84.2 శాతం ఉందని, ఒక్క బీసీలే 56.4 శాతంతో అత్యధిక జనాభా కలిగిన సమూహంగా నిలిచారని నివేదిక పేర్కొంది. ఎస్సీలు 17.4 శాతం., ఎస్టీలు 10.4 శాతం, ఓసీలు 11.9 శాతం ఉన్నారని తెలిపింది. జనాభాపరంగా మాదిగ (10.3 శాతం), ముస్లిం (7.9 శాతం), ముదిరాజ్ (7.4 శాతం), లంబాడి (6.8 శాతం)లు అగ్రస్థానంలో ఉన్నారని వెల్లడించింది. 'కాంపోజిట్ బ్యాక్‌వర్డ్‌నెస్ ఇండెక్స్' (సీబీఐ) పేరిట 42 రకాల అంశాలను పరిగణనలోకి తీసుకుని లెక్కించారు. ఓసీల వెనుకబాటుతనం సూచిక 31 పాయింట్లుగా ఉంటే, ఎస్సీలది 96, ఎస్టీలది 95 పాయింట్లుగా ఉంది. అంటే ఓసీల కంటే ఎస్సీ, ఎస్టీలు మూడు రెట్లు ఎక్కువ వెనుకబడి ఉన్నారు. అలాగే బీసీల వెనుకబాటుతనం 86 పాయింట్లు ఉండగా, రాష్ట్ర సగటు 81 పాయింట్లుగా నమోదైంది. వెనుకబాటుతనాన్ని నిర్ణయించడంలో విద్య అత్యంత కీలకమైన అంశమని నివేదిక తేల్చింది. ఇంగ్లిష్ మీడియం విద్య అందుబాటులో ఉన్న కులాలు సామాజికంగా మెరుగైన స్థితిలో ఉన్నాయని పేర్కొంది. పేదరికంలో ఉన్నప్పటికీ ఓసీ వర్గాలకు చెందిన 34 శాతం మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తుండగా.. ఎస్సీ, ఎస్టీల్లో ఆ సంఖ్య 5 శాతంమాత్రమే ఉందని తెలిపింది.

ఎస్సీ, ఎస్టీల్లో 45 శాతం మంది దినసరి కూలీలు..

ఎస్సీ, ఎస్టీల్లో 45 శాతం మంది దినసరి కూలీలుగా జీవనం సాగిస్తుండగా, ఓసీల్లో కేవలం 9 శాతమే ఉన్నట్లు వెల్లడించింది. ప్రైవేట్ రంగ వృత్తుల్లో 30 శాతం వాటా ఓసీలదే కాగా, ఎస్టీల వాటా 4 శాతం, ఎస్సీల వాటా 14 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. రాష్ట్రంలో 1.1 కోట్ల మంది రూ.2 లక్షలలోపు వార్షిక ఆదాయంతో గడుపుతుండగా, ఇందులో 58 శాతం మంది బీసీలే ఉండటం ఆందోళనకరమని నిపుణుల బృందం పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో 33 శాతం ఇళ్లకు ఇప్పటికీ మరుగుదొడ్ల వసతి లేదని, ఓసీల ఇళ్లలో 36 శాతం మందికి రిఫ్రిజిరేటర్లు ఉండగా, ఎస్సీల్లో ఆ సంఖ్య 16 శాతానికి పరిమితమైందని తెలిపింది.

పట్టణీకరణ పెరిగినా తగ్గని కుల వివక్ష..

పట్టణీకరణ పెరిగినప్పటికీ కుల వివక్ష తగ్గలేదని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సామాజిక వెనుకబాటుతనం మధ్య అంతరం అలాగే ఉందని నివేదిక స్పష్టం చేసింది. ప్రభుత్వ పథకాల్లోనూ కులాల వారీగా లబ్ధి భిన్నంగా ఉందని, ఎస్సీ, ఎస్టీలు ఉచిత బస్సు ప్రయాణం, ఇళ్ల పథకాల ద్వారా ఎక్కువగా ప్రయోజనం పొందుతుండగా, బీసీలు పెన్షన్లు, గృహజ్యోతి పథకాలపై ఆధారపడుతున్నారని వెల్లడించింది. ఓసీలు రైతు భరోసా, వ్యవసాయ ఉచిత విద్యుత్ ద్వారా ఎక్కువ లబ్ధి పొందుతున్నట్లు సర్వే వెల్లడించింది..

# బీజేపీ పార్టీ మద్దతుతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓరుగంటి మాధురి వెంటనే రాజీనామా చెయ్యాలి.





**రంగాపురం గ్రామ బీజేపీ కార్యకర్తలు.**

**మన దునియా,రంగాపురం:ఏప్రిల్ 23**

భారతీయ జనతా పార్టీ నాయకుల సహకారాలతో రంగాపురం గ్రామ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల శ్రమతో సర్పంచ్ గా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓరుగంటి మాధురి వెంటనే రాజీనామ చెయ్యాలని రంగాపురం గ్రామ బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేశారు. బుధవారం రంగాపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్పంచ్ ఎన్నికల సమయంలో మేము ఓరుగంటి మాధురి గెలుపు కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ తన గెలుపు కోసం అహర్నిశలు పనిచేసి గెలిపించుకుంటే ఈ రోజు తన స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరడం సిగ్గుచేటు అన్నారు.మాధురి గానీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు గానీ ఏ మాత్రం ఆత్మ అభిమానం ఉన్న వెంటనే సర్పంచి పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లి ఎవరి సత్తా ఏంటో నిరూపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పక్క పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులను చేర్పించుకోవడం మీద ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలను నెరవేర్చడం, గ్రామాల్లో పేర్కొన్న సమస్యలపై పరిష్కరించాలో దృష్టి పెడితే బాగుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల పార్టీ ఉపఅధ్యక్షులు గుర్రపు నరేష్ కుమార్,ఓబీసీ మండల మోర్చా అధ్యక్షుడు ములక రాజేష్,గ్రామ బూత్ అధ్యక్షుడు బల్ల రాజు,ఎస్సీ మోర్చ అధ్యక్షుడు మంచాల సోహన్,కార్యదర్శి రాపర్తి అనిల్,ఉపాధ్యక్షుడు మార్తా నరేందర్,7 వా వార్డు సభ్యుడు జోగు ప్రభాకర్,మార్తా రామ్మూర్తి ,ఎర్రబెల్లి నవీన్ ,శనిగరం అన్వేష్ తదిరులు పాల్గొన్నారు.

# ముంబై ధమాల్... సంజూ సెంచరీ, అకీల్ స్పిన్ మ్యాజిక్ తో సీఎస్కే సూపర్ విక్టరీ

**ముంబై ఇండియన్స్‌పై చెన్నై సూపర్‌కింగ్స్ ఘన విజయం**

**అజేయ సెంచరీతో చెలరేగిన సంజు శాంసన్**

**4 వికెట్లతో ముంబై బ్యాటింగ్‌ను కుప్పకూల్చిన అకీల్ హొసేన్**

**103 పరుగుల భారీ తేడాతో గెలిచిన సీఎస్కే**

**పేలవ ప్రదర్శనతో చేతులెత్తేసిన ముంబై బ్యాటర్లు**

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ అద్భుత విజయం నమోదు చేసింది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై 103 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. సంజు శాంసన్ (101లి) అద్భుత శతకంతో కదంతొక్కగా, బౌలింగ్‌లో అకీల్ హొసేన్ (4/17) మాయ చేయడంతో చెన్నై సునాయాసంగా గెలుపొందింది. 208 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. 11 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయింది. స్పిన్నర్ అకీల్ హొసేన్ ధాటికి ముంబై బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలిపోయింది. సూర్యకుమార్ యాదవ్ (36), తిలక్ వర్మ (37) కాసేపు పోరాడినా, వీరిద్దరూ ఔటయ్యాక మిగతా బ్యాటర్లు చేతులెత్తేశారు. దీంతో ముంబై 19 ఓవర్లలో 104 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. చెన్నై బౌలర్లలో అకీల్ హొసేన్ 4 వికెట్లతో ముంబై పతనాన్ని శాసించగా, నూర్ అహ్మద్ రెండు వికెట్లు తీశాడు. అంతకుముందు, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్‌కింగ్స్, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజు శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 54 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికి రుతురాజ్ గైక్వాడ్ (22), డెవాల్డ్ బ్రెవిస్ (21) నుంచి కొంత సహకారం లభించింది. ముంబై బౌలర్లలో గజన్‌ఫర్ రెండు వికెట్లు పడగొట్టాడు.



# టాస్ వేళ రుతురాజ్ పేరు మర్చిపోయిన రవిశాస్త్రి... వీడియో ఇదిగో!

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోరులో విచిత్ర సంఘటన**

**చెన్నై సారథి రుతురాజ్ గైక్వాడ్ పేరు మర్చిపోయిన వ్యాఖ్యాత రవిశాస్త్రి**

**కొన్ని క్షణాలు ఆగి, గుర్తు తెచ్చుకుని పేరు పలకడంతో నవ్వులు**

**సామాజిక మాధ్యమాల్లో ఈ ఘటన దృశ్యాలు వైరల్**

**టాస్ గెలిచి ముంబై ఇండియన్స్ క్షేత్రరక్షణ ఎంపిక**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య పోరులో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. వాంఖడే మైదానంలో టాస్ సమయంలో... భారత క్రికెట్ దిగ్గజం, ప్రముఖ వ్యాఖ్యాత రవిశాస్త్రి, చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ పేరును క్షణకాలం పాటు మర్చిపోయాడు. దీంతో అతడు కొద్దిసేపు నిశ్శబ్దంగా ఉండిపోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. వివరాల్లోకి వెళితే, రవిశాస్త్రి ఇరు జట్ల సారథులను పరిచయం చేసే క్రమంలో, ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యా పేరు చెప్పి, "నీలిరంగు జట్టు తరపున హార్దిక్ పాండ్యా, పసుపుపచ్చ జట్టు తరపున..." అంటూ ఒక్కసారిగా ఆగిపోయాడు. కొన్ని క్షణాల విరామం తర్వాత, గుర్తు తెచ్చుకుని "రుతురాజ్ గైక్వాడ్" అని పలికాడు. ఈ చిన్న పొరపాటుతో మైదానంలో నవ్వులు విరిశాయి. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించాయి. ఈ పోరులో హార్దిక్ పాండ్యా టాస్ గెలిచి, ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ఈ సందర్భంగా రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ, "మేము కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నాం. వాంఖడేలో మొదట బ్యాటింగ్ చేసినా, బౌలింగ్ చేసినా ఉత్తమ ప్రదర్శన ఇవ్వాల్సిందే. మా ఆటతీరు బాగుంది, కానీ కొన్ని కీలక సమయాల్లో మాకు అనుకూలంగా మలుచుకోలేకపోతున్నాం" అని వివరించారు. కాగా, తొడ కండరాల గాయం కారణంగా ముంబై ఆటగాడు రోహిత్ శర్మ ఈ పోటీలో ఆడలేదు. మరోవైపు, పిక్క కండరాల నొప్పితో బాధపడుతున్న చెన్నై ఆటగాడు ధోని ఇంకా కోలుకోకపోవడంతో ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటివరకు మైదానంలోకి అడుగుపెట్టలేదు.




# మరో సెంచరీ బాదిన సంజూ... సీఎస్కే భారీ స్కోరు



**ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో చెలరేగిన సంజూ శాంసన్**

**54 బంతుల్లో 101 పరుగులతో అజేయ శతకం**

**ఈ సీజన్‌లో శాంసన్‌కు ఇది రెండో సెంచరీ**

**నిర్ణీత 20 ఓవర్లలో 207 పరుగులు చేసిన చెన్నై సూపర్ కింగ్స్**

**ముంబై ఇండియన్స్ ముందు 208 పరుగుల భారీ లక్ష్యం**

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్ సంజూ శాంసన్ అద్భుత ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఇటీవల ఢిల్లీ క్యాపిటల్స్‌పై సెంచరీతో మెరిసిన శాంసన్, తాజాగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మరో అజేయ శతకం బాదాడు. వాంఖడే స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో శాంసన్ (101 నాటౌట్: 54 బంతుల్లో, 10 ఫోర్లు, 6 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో, చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. చెన్నై ఇన్నింగ్స్‌ను రుతురాజ్ గైక్వాడ్ (22) వేగంగా ఆరంభించినా, ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు స్వల్ప స్కోర్లకే వెనుదిరిగినా, సంజూ శాంసన్ మాత్రం ఒక వైపు క్రీజులో పాతుకుపోయి ముంబై బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తనదైన శైలిలో బౌండరీలు, సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి డివాల్డ్ బ్రెవిస్ (21), జేమీ ఓవర్టన్ (15) నుంచి కొంత సహకారం లభించింది. ముంబై బౌలర్లలో ఏఎం గజన్‌ఫర్, అశ్విని కుమార్ చెరో రెండు వికెట్లు తీయగా, జస్ప్రీత్ బుమ్రా ఒక వికెట్ పడగొట్టాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా రెండు ఓవర్లలోనే 38 పరుగులు సమర్పించుకున్నాడు. ముంబై ఇండియన్స్ విజయానికి 208 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది.

# సమవుజ్జీల పోరు... సీఎస్కేపై టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే)తో కీలక మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ (ఎంఐ) కెప్టెన్ హార్దిక్ పాండ్యా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ముంబైలోని వాంఖడే స్టేడియం ఈ హైవోల్టేజ్ పోరుకు వేదికగా నిలిచింది. ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ కావడంతో అభిమానుల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ముంబై, చెన్నై జట్లు ఆరేసి మ్యాచ్‌లు ఆడగా.. చెరో రెండు విజయాలు, నాలుగు ఓటములతో సమానంగా ఉన్నాయి. వరుస ఓటముల తర్వాత గత మ్యాచ్‌లో గుజరాత్‌పై గెలిచి ముంబై తిరిగి ఫామ్‌లోకి రాగా, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన గత మ్యాచ్‌లో చెన్నై 10 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో ఇరు జట్లకు ఈ మ్యాచ్ కీలకంగా మారింది. టాస్ గెలిచిన అనంతరం హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ, "మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. గత మ్యాచ్‌లో మా ఆటగాళ్లు అద్భుతంగా రాణించారు. అదే ఉత్సాహాన్ని కొనసాగించాలనుకుంటున్నాం. ఈ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం, అందుకే లక్ష్యాన్ని ఛేదించాలని నిర్ణయించుకున్నాం. జట్టులో ఎలాంటి మార్పులు చేయడం లేదు" అని తెలిపాడు. గాయం కారణంగా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌కు కూడా దూరమయ్యాడు. మరోవైపు, చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ, "మేం కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నాం. వాంఖడేలో బాగా ఆడటం ముఖ్యం. కొన్ని కీలక సమయాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం. ధోనీ లేకపోయినా, అతడి వల్లే మాకు దేశవ్యాప్తంగా ఇంత మద్దతు లభిస్తోంది. ఈ మ్యాచ్‌లో అభిమానులను సంతోషపెడతామని ఆశిస్తున్నాం" అని చెప్పాడు. చెన్నై జట్టులో ఒక మార్పు చోటుచేసుకుంది. మాథ్యూ షార్ట్ స్థానంలో ప్రశాంత్ వీర్ ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చాడు. ముంబై ఇండియన్స్ జట్టు: క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్, మిచెల్ శాంట్నర్, క్రిస్ భగత్, జస్‌ప్రీత్ బుమ్రా, అల్లా ఘజన్‌ఫర్, అశ్వని కుమార్. ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్లు: మయాంక్ రావత్, కార్బిన్ బాష్, రాజ్ బావా, డానిష్ మలేవార్, రఘు శర్మ. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు: సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), సర్ఫరాజ్ ఖాన్, శివమ్ దూబే, డివాల్డ్ బ్రెవిస్, జేమీ ఓవర్టన్, అన్షుల్ కంబోజ్, నూర్ అహ్మద్, ముఖేష్ చౌదరి, గుర్‌జప్‌నీత్ సింగ్. ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్లు: ప్రశాంత్ వీర్, మాథ్యూ షార్ట్, మాట్ హెన్రీ, అకీల్ హొసేన్, ఉర్విల్ పటేల్.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## రామ్ చరణ్ ను కలిసిన 'వాళా 2' టీమ్



**మలయాళ బ్లాక్‌బస్టర్ 'వాళా 2' తెలుగులో రిలీజ్**

**రామ్ చరణ్ ను కలిసిన చిత్రబృందం**

**సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న సాహు గారపాటి, అర్చన**

**షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై తెలుగులో విడుదల కానున్న చిత్రం**

**దర్శకుడు విపిన్ దాస్, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపిన చరణ్**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మలయాళంలో భారీ విజయం సాధించిన 'వాళా 2' చిత్ర బృందానికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. మలయాళంలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈ సినిమాను రేపు (ఏప్రిల్ 24) తెలుగులోనూ విడుదల చేస్తుండటంతో, చిత్ర బృందానికి ఆయన మద్దతు ప్రకటించారు. ఈ విషయాన్ని రామ్ చరణ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇవాళ 'వాళా 2' టీమ్ పెద్ది సెట్స్ పై రామ్ చరణ్ ను కలిసింది.దీనిపై రామ్ చరణ్ స్పందిస్తూ, ""వాళా 2' టీమ్‌ను కలవడం చాలా ఆనందంగా ఉంది. మలయాళంలో భారీ విజయం సాధించిన ఈ చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాను తెలుగు వారికి అందిస్తున్న నిర్మాతలు సాహు గారపాటి, అర్చనలకు నా అభినందనలు" అని పేర్కొన్నారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాను విస్తృత ప్రేక్షకులకు పరిచయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ ప్రాజెక్టు వెనుక కీలక శక్తిగా ఉన్న దర్శకుడు విపిన్ దాస్, మరో దర్శకుడు సావిన్ ఎస్ఏతో పాటు, షైన్ స్క్రీన్స్ బ్యానర్‌కు, యువ చిత్ర బృందానికి రామ్ చరణ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## సెలబ్రిటీలు నాకు రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోతుంటారు: గీతా మాధురి

**నోయల్ టాక్ షోలో సంచలన వ్యాఖ్యలు చేసిన గీతా మాధురి**

**తాను కాఫీ షాపులకు వెళ్లినప్పుడల్లా ఎవరో ఒక సెలబ్రిటీ జంట కనబడుతుందన్న గీత**

**వాటి గురించి చెబితే కాపురాలు కూలిపోతాయని వ్యాఖ్య**

టాలీవుడ్ సింగర్ గీతా మాధురి సాధారణంగా వివాదాలకు దూరంగా ఉంటారు. అనవసరమైన విషయాల జోలికి ఆమె వెళ్లరు. గాయకుడు నోయెల్ నిర్వహిస్తున్న యూట్యూబ్ టాక్ షోలో పాల్గొన్న ఆమె... సెలబ్రిటీల వ్యక్తిగత విషయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. ఇంటర్వ్యూలో గీత మాట్లాడుతూ... తాను చాలా అరుదుగా కాఫీ షాపులకు వెళతానని, కానీ వెళ్ళినప్పుడల్లా ఎవరో ఒక సెలబ్రిటీ జంట తనకు అక్కడ 'రెడ్ హ్యాండెడ్'గా దొరికిపోతారని చెప్పారు. "నేను వెళ్ళిన ప్రతిసారీ ఎవరో ఒకరు నాకు దొరుకుతూనే ఉంటారు. నేను చూసిన వాటి గురించి ఇప్పుడు నోరు విప్పితే చాలా మంది కాపురాలు కూలిపోవడం ఖాయం" అని ఆమె నవ్వుతూనే సంచలన విషయాన్ని వెల్లడించారు. ఆమె వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె చూసిన ఆ 'సీక్రెట్ కపుల్స్' ఎవరు? వారు టాలీవుడ్ ప్రముఖులేనా? అని సోషల్ మీడియాలో నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు.





## నేను నటిని.. కంటెంట్ క్రియేటర్‌ని కాదు: శివాత్మిక రాజశేఖర్

**ఇండస్ట్రీలో నిలబడాలంటే ప్రతిభ ఉండాలన్న శివాత్మిక**

**'దొరసాని'లో నటన వల్లే తనకు 'రంగమార్తాండ'లో అవకాశం వచ్చిందని వెల్లడి**

**సోషల్ మీడియాలో ఎక్కువ ఫాలోవర్లు ఉన్నవారికి సినిమాల్లో అవకాశాలు ఇస్తున్నారని విమర్శ**

ప్రముఖ సినీ నటులు రాజశేఖర్, జీవితల కుమార్తె శివాత్మిక ఇండస్ట్రీలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... నెపోటిజం, సినిమా అవకాశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాజశేఖర్ కూతురిగా దర్శకులను కలిసే అవకాశం తనకు సులభంగా రావొచ్చు కానీ, ప్రతిభ ఉంటేనే ఇండస్ట్రీలో నిలబడగలమని ఆమె స్పష్టం చేసింది. తనకు 'రంగమార్తాండ'లో అవకాశం రావడానికి 'దొరసాని'లోని తన నటనే కారణమని గుర్తు చేసింది.

తాను రాజశేఖర్ కూతురిని అని తెలిసి కూడా కొన్ని ప్రాజెక్టుల నుంచి తనను తప్పించారని, దానికి కారణం తనకంటే మరొకరికి సోషల్ మీడియాలో ఎక్కువ మంది ఫాలోవర్లు ఉండటమేనని వెల్లడించింది. "నేను ఒక నటిని, కంటెంట్ క్రియేటర్‌ని కాదు. ఒక పాత్రకు నటి సెట్ అవుతుందా లేదా అని చూడాలి కానీ, ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లను చూసి అవకాశాలు ఇవ్వడం ఏంటి?" అని ఆమె పరిశ్రమ తీరును ప్రశ్నించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com